18 నుంచి పీజీ మూడో సెమిస్టర్ పరీక్షలు

నయీంనగర్, డిసెంబర్ 5 : కాకతీయ విశ్వవిద్యాలయ పీజీ మూడో సెమిస్టర్(రెగ్యులర్, ఇంప్రూవ్‌మెంట్) పరీక్షలు ఈ నెల 18 నుంచి నిర్వహిస్తున్నట్లు పరీక్షల నియంత్రణాధికారి నరసింహాచారి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి సౌజన్య తెలిపారు. మొదటి పేపర్ 18న, రెండో పేపర్ 20, మూడోపేపర్ 23, నాలుగో పేపర్ 27, ఐదో పేపర్ 30, ఆరో పేపర్ జనవరి 2 నిర్వహిస్తున్నామని, ఇతర వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో సంప్రదించాలని వారు కోరారు.

శాయంపేట పంచాయతీ కార్యదర్శిపై విచారణ

ఎంక్వైరీ అధికారిగా ఎంపీడీవో ఫణిచంద్ర

శాయంపేట, డిసెంబర్ 5 : అక్విటెన్స్ లేకుండా ఆసరా పింఛన్ల పంపిణీ వ్యవహారంపై ప్రభుత్వ అధికారులు శాయంపేట పంచాయతీ కార్యదర్శిపై విచారణకు ఆదేశించారు. విచారణ అధికారిగా ఎంపీడీవో ఫణి చంద్రను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపి నివేదికను అందించాలని సూచించారు. అయితే శాయంపేట ఘటన నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు అక్విటెన్స్ రిజిస్టర్లు నిర్వహించాలని సర్క్యులర్లు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS, AT WARANGAL
A.R.B. NO. 296/2022

Between:
M/s Kalpalatha Chit Fund Pvt. Ltd., Warangal ...Disputant
AND
Sai Baba Fertilizers, rep, its Prop: G. Pullaiah & others ..Opponents
TO:
Opp. No.3 : MULUGU GOPAL, S/o Satyanarayana, Occu: Business, R/o. H.No. 16-4-1438/1, Shivanagar, Warangal.
Opp. No.5 : GURRAM PRASAD, S/o, Pullaiah, H. No.16-5-289, Under bridge Road, R/o. H.No. 9-9-172, Yellam Bazar, Warangal.
Please take notice that the above disputant filed dispute against you and other Opponents No. 1, 2 and 4 for recovery of money summons were Issued several times but you did not receive and failed to appear before the Deputy Registrar of Chits, hence both of you appear before the Deputy Registrar of Chits on 13-12-2024 in person or through advocate at 11-00 A.M, referred above, otherwise the case will be decided ex-parte and issued award certificate in favour of disputant. Hence this notice.
S/d. **DIST. REGISTRAR WARANGAL**
O/o. The Deputy Registrar of Chits, Warangal.

PUBLIC NOTICE
It is informed to the General Public that Gundeboina Srinivas @ Srinivasulu S/o. Buchiramulu has applied for sanction of Housing Loan to Andhra Pradesh Grameena Vikas Bank for purchase of the All House with open place property bearing H.No.35-3-691, in plot No.45 part in Sy.No.10, admeasuring 177.77 Sq.Yards or 148.63 Sq.Meters, situated at Brundavan Colony, Gopalpuram, Hanamkonda Mandal and District. Gundeboina Srinivas @ Srinivasulu had entered into agreement of sale with Samudrala Venkateshwarlu S/o. Srinivasa Chary to purchase the above property. Samudrala Venkateshwarlu had inturn purchased the same for Kurre Sambaiah vide Doc.No. 7012/2011 and Kurre Sambaiah had purchased the same from legal heirs of Biyyala Janardhan Rao under registered sale deed vide document No. 2957/2005.
If anybody is having any objection for sanctioning of loan to Gundeboina Srinivas @ Srinivasulu, the same may be informed to the below mentioned address within 7 days of this notice with sufficient evidence. If no objections are received within 7 days, the bank will go further and issue the loan and thereafter if any objections are raise the same shall not be valid.
Sd/- **P. ARAVIND** ADVOCATE
H.No: 8-11-180, Warangal.

PUBLIC NOTICE
Under the instructions of my client M/s: Shriram Finance Limited, Huzurabad Branch. I issue the following notice to general public. My client intends to grant to loan to title Panuganti Chandu, S/o. Late Panuganti Thirupathi Reddy, Age: 27 years, Occ: Agriculture, R/o: H.No. 3-31, Dandepally village Elkathurthy mandal of Hanamakonda dist by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if anyone have any claims, charges mortgages, Sale agreements Court Attachment, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice otherwise, later objections will not bind my client in this regard
SCHEDULE OF THE PROPERTY
In Dandepalli village, a TIN SHEET house bearing number 3-31, total open place to an extent of 179.33 Square yards its equivalent to an extent of 149.91 Square meters, in which a constructed tin sheet house was to an extent of 373.00 Square feet's, within the boundaries
East: House of P. Laxma Reddy
West: GP Road
North: Plot of MD. Shaheen and brothers
South: House of P. Sanjeeva Reddy
is situated at Dandepalli village Elkathurthy mandal of Hanamakonda dist
Date: 05-12-2024
Sd/- **G. LAXMANA MURTHY,** Advocate
Huzurabad. Cell No. 94403 69866

IN THE COURT OF PRINCIPAL DISTRICT JUDGE AT HANAMKONDA
GWOP 18 of 2024

Between:
Pasupuleti Sampurna ...Petitiner
AND
To Whom so ever concern ...Respondent
PUBLIC NOTICE
Please take notice that Smt. Pasupuleti Sampurna W/o Late Venkat Rao, Age: 34 years Occu: Household R/o H.No. 6-87-B, Ramulavari Temple, Bhimavaram Village of Ulavapadu Mandal, Nellore District has filed a petition U/s 8 (2) 9 of Hindu Minority and Guardianship Act 1953 R/W Sec 28 & 29 of GW Act to appoint Smt. Pasupuleti Sampurna as a next and natural guardian to look after the minor Pasupuleti Yamini Saraswathi and her Properties vide GWOP No. 18 of 2024 before the Hon'ble Principal District Judge at Hanamkonda and the same is posted to 30-12-2024 at 10.30 am for appearance and hearing of the case. If any person whom so ever interested on that petition, will appear before the Hon'ble Principal District judge at Hanamkonda on 30-12-2024 and Contest the matter, if any person will not be appear and contest the matter, The Hon'ble court will proceed the case in further.
(With the permission of the Hon'ble Court)
S/d. **M. Venkat Raja Reddy** M.Com LL.B
Advocate, H.No. 1-7-928, Ekashila Society Colony, Hunter Road, Hanamkonda.
Cell: 9985064440

నిత్యం ట్రాఫిక్ జాం.. వాహనదారులకు నరకం..

- వడ్డేపల్లి జంక్షన్‌లో అవస్థలు పడుతున్న ప్రజలు, వాహనదారులు
- ట్రాక్టర్ అడ్డాతో సమస్య మరింత తీవ్రం.. పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు

వడ్డేపల్లి జంక్షన్‌లో ట్రాఫిక్ జామ్

నయీంనగర్, డిసెంబర్ 5 : వడ్డేపల్లిలో జంక్షన్‌లో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు, జనాలు నానా ఇబ్బందులు పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం ఈ సమస్య మరింత ఎక్కువగా ఉందని, ట్రాఫిక్ పోలీసులు ఉన్నా కూడా లేనట్టే వ్యవహరిస్తున్నారని పలువురు చెబుతున్నారు. దీంతో స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగాలకు పోయే వారు సతమతమవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. జంక్షన్ వద్ద ఇసుక ట్రాక్టర్లు ఉండడంతో సమస్య మరింత జఠిలమవుతున్నదని, అక్కడే విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ పోలీసులు ఏ మాత్రం పట్టించుకోరన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఫైన్‌లు వేస్తున్నాం..
- కాజీపేట ట్రాఫిక్ సీఐ నాగబాబు

ట్రాక్టర్లు అక్కడ నిలుపుతున్నది వాస్తవమే. వారికి నిరంతరం ఫైన్‌లు వేస్తున్నాం. జవహర్ కాలనీ బ్రిడ్జి బంద్ కావడంతో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంది. ట్రాఫిక్ నియంత్రణకు ఏఎస్సైతో పాటు మరో ఇద్దరు సిబ్బందిని నియమించాం. నిరంతరం పర్యవేక్షిస్తున్నాం.

మాట్లాడుతున్న రాష్ట్ర పరిశీలకుడు డాక్టర్ మైఖేల్ సుకుమార్

కుష్టు వ్యాధి లక్షణాలపై ప్రజలకు వివరించాలి

న్యూశాయంపేట, డిసెంబర్ 5 : ఆరోగ్య, ఆశ కార్యకర్తలు ఈ నెల 15వ తేదీ వరకు ఇంటింటా సర్వే నిర్వహించి ప్రజలకు కుష్టు వ్యాధి లక్షణాలపై అవగాహన పెంపొందించాలని రాష్ట్ర పరిశీలకుడు డాక్టర్ మైఖేల్ సుకుమార్ సూచించారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా నూతన లెప్రసీ కేస్ డిటెక్షన్ సర్వేలైన్స్ కార్యక్రమాన్ని న్యూశాయంపేట పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలో భారతదేశంలోనే ఎక్కువ కేసులు నమోదవుతున్నాయని, వీటిలో 6 శాతం పిల్లల్లో నమోదు కావడంపై ఆందోళన వ్యక్తం చేశారు. లక్షణాలను తొలి దశలోనే గుర్తిస్తే నయం చేయొచ్చని వివరించారు. అదనపు జిల్లా వైద్యాధికారి మదన్మోహన్ రావు మాట్లాడుతూ.. ఒంటిపై పాలిపోయిన, రాగి రంగులో స్పర్శ లేని మచ్చలు ఉంటే వెంటనే వైద్య సిబ్బందికి చూపాలన్నారు. ఇది వంశపారంపర్యంగా వచ్చే వ్యాధి కాదన్నారు. కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్‌రెడ్డి, హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మల్లికాంబ మనోవికాస కేంద్రానికి ఆర్థికసాయం అందజేస్తున్న నర్సింగ్ విద్యార్థులు

దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ అనితారెడ్డి

హనుమకొండ, డిసెంబర్ 5 : దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ అనితారెడ్డి సూచించారు. అంతర్జాతీయ దివ్యాంగుల వారోత్సవాల్లో భాగంగా రోహిణి నర్సింగ్ కళాశాలలో మల్లికాంబ మనోవికాస కేంద్రం నిర్వాహకులు బండా రామలీల అధ్యక్షతన నిర్వహించిన అవగాహన సదస్సుకు అనితా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మల్లికాంబ కేంద్రంలోని మానసిక దివ్యాంగులకు రోహిణి కాలేజీ ఆఫ్ నర్సింగ్ వారు రూ. 5వేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో వరంగల్ సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ వసుధ, సుధాకర్, మధు, కేంద్రం నిర్వాహకులు ప్రొఫెసర్ పద్మ, కల్యాణ్ పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణపై సీఎం రేవంత్‌రెడ్డిది కపట వైఖరి'

సమావేశంలో మాట్లాడుతున్న మంద రాజు

హనుమకొండ, డిసెంబర్ 5 : సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకనుగుణంగా ఎస్సీల వర్గీకరణ చేయకుండా మాదిగలను మోసం చేస్తూ మాలలకు కొమ్ముకాస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై మరో పోరాటానికి సిద్ధం కావాలని ఎంఎస్‌పీ జిల్లా కో ఆర్డినేటర్ మంద రాజు మాదిగలకు పిలుపునిచ్చారు. గురువారం బాలసముద్రంలోని ఏకశిళ పార్కులో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పుతో రిజర్వేషన్ వాటా వస్తుందని మాదిగలంతా ఆశతో ఎదురు చూస్తున్న తరుణంలో ఎస్సీ వర్గీకరణ చేయకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తూ మాలలకు కాంగ్రెస్ ప్రభుత్వం కొమ్ము కాస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరగా వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేయకపోతే కాంగ్రెస్ పార్టీపై మాదిగల తిరుగుబాటు ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా వర్గీకరణ సాధించి తీరుతామన్నారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకుడు పుట్ట రవి, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్, జిల్లా కార్యదర్శులు సుంచు రజినీకుమార్, మంద స్వరాజ్ పాల్గొన్నారు.

అబద్ధాలతో అధికారంలోకి కాంగ్రెస్

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్

మడికొండ, డిసెంబర్ 5 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో అబద్ధాలు, అమలుకాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. మడికొండ చౌరస్తాలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ నిర్వహించిన సభలో ఆయన మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా అరూరి మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నయా పైసా కూడా తేలేదని, ఎన్నికల ముందు తీసుకొచ్చిన నిధులతోనే ఇప్పుడు శంకుస్థాపనలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రజలకు ఏం చేసిందని విజయోత్సవాలు చేసుకుంటున్నారని ప్రశ్నించారు. కార్యక్రమంలో నియోజకవర్గ అసెంబ్లీ యాత్ర ప్రముఖ్ బన్న ప్రభాకర్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్, 46వ డివిజన్ కార్పొరేటర్ మునిగాల సరోజన, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వన్నాల వెంకటరమణ, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు పట్టపురం ఏకాంతం గౌడ్ పాల్గొన్నారు.

మున్నూరు కాపు వినియోగదారుల సంఘం మహిళా డైరెక్టర్‌గా రజిత

నియామక పత్రాన్ని అందుకుంటున్న రజిత

పరకాల, డిసెంబర్ 5 : మున్నూరు కాపు మహిళా పరస్పర సహాయ వినియోగదారుల సంఘం రాష్ట్ర డైరెక్టర్‌గా మల్లక్కపేటకు చెందిన బొజ్జం రజితను నియమించారు. ఈ మేరకు సిద్దిపేట జిల్లాలో జరిగిన సంఘం ఎన్నికల్లో వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సంఘం రాష్ట్ర నేత సర్దార్ పుట్ట పురుషోత్తమ్ రావు నియామక పత్రం అందించారు.

కేయూలో మూడు రోజుల సదస్సు

నయీంనగర్, డిసెంబర్ 5 : కాకతీయ విశ్వవిద్యాలయ చరిత్ర, టూరిజం మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 7,8,9వ తేదీల్లో ఎపిగ్రాఫికల్ సొసైటీ ఆఫ్ ఇండియా 49వ వార్షిక కాంగ్రెస్, 43వ ప్లేస్ నేమ్స్ సొసైటీ ఆఫ్ ఇండియా వార్షిక కాంగ్రెస్ మూడు రోజుల సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు సోషల్ సైన్స్ విభాగాల డీన్, లోకల్ సెక్రటరీ మనోహర్, కార్యక్రమ సమన్వయ అధికారి రాజ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

కేయూ పరీక్షల నియంత్రణాధికారిగా రాజేందర్

నయీంనగర్, డిసెంబర్ 5 : కాకతీయ విశ్వవిద్యాలయ నూతన పరీక్షల నియంత్రణాధికారిగా కామర్స్ విభాగాచార్యులు రాజేందర్‌ను నియమిస్తూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.

కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఎంసీపీఐ(యూ) నాయకులు

కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయాలి

హనుమకొండ, డిసెంబర్ 5 : ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియం నుంచి కలెక్టర్ వరకు ర్యాలీగా వచ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కుంటిసాకులతో దాటవేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కారణాలను మాత్రం బీఆర్ఎస్ పార్టీపై నెడుతున్నదన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజాస్వామ్య ప్రభుత్వం అనుసరించే విధానం ఇది కాదన్నారు. పాలనా విధానంపై చర్చించకుండా, చేసిన వాగ్దానాలను అమలు చేయకుండా ఏడాది ఉత్సవాలను నిర్వహించడం ఏంటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది మరోవైపు సెక్యులర్ వ్యతిరేక పార్టీ బీజేపీ తెలంగాణలో బలపడడానికి కారణం అయిందన్నారు. చేయూత పింఛన్లు, రైతు రుణమాఫీ, రైతు బంధు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు, ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పేదలకు ఇందిరమ్మ గృహాలు నిర్మించడంతో పాటు ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామిక పునరుద్ధరించాలని, బూటకపు ఎన్‌కౌంటర్లు తక్షణమే నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గడ్డం నాగార్జున, నీల రవీందర్, మాస్ సావిత్రి, కర్ర రాజిరెడ్డి, కిషన్, దామరకొండ రమేశ్, చీపురు ఓదయ్య, మంద భద్రయ్య, మొగిలి శ్రీనివాసరావు, కూనూరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరి

జూడో పోటీల్లో గురుకుల విద్యార్థులకు పతకాలు

మడికొండ, డిసెంబర్ 5 : ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు వరంగల్‌లోని కెమిస్ట్రీ భవన్‌లో జరిగిన 68వ ఎస్ఎఫ్‌జీఐ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూడో ఛాంపియన్‌షిప్ పోటీలో మడికొండ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల విద్యార్థులు సుచిత్ర, నిరీక్షణ, కీర్తి, దివ్య, స్పందన, తేజశ్రీ, సాయిప్రీతి బంగారు పతకాలు, చరిష్మా, కృప, అనుష్క వెండి పతకాలు కైవసం చేసుకున్నట్లు ప్రిన్సిపాల్ దాసరి ఉమామహేశ్వరి తెలిపారు. వీరిలో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు 10 నుంచి 16వ తేదీ వరకు పంజాబ్‌లోని లూథియానాలో జరిగే 68వ ఎస్ఎఫ్‌జీఐ నేషనల్ జూడో చాంపియన్‌షిప్ పోటీలకు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జూడో శిక్షకుడు నాగరాజు, పీడీ పద్మ, పీఈటీ సరితను ప్రిన్సిపాల్ అభినందించారు.


సింగారం జడ్పీ పాఠశాలకు రూ.లక్ష విరాళంగా అందజేస్తున్న రిటైర్డ్ హెచ్ఎం రవీంద్రశర్మ–పరంశ్రీ దంపతులు

పాఠశాలకు రిటైర్డ్ హెచ్ఎం రూ.లక్ష విరాళం

ఐనవోలు, డిసెంబర్ 5 : తాను చాలా కాలంగా పాఠాలు చెప్పిన పాఠశాలకు రిటైర్డ్ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు రూ. లక్ష విరాళం అందించారు. మండలంలోని సింగారం జడ్పీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా గుడి రవీంద్రశర్మ విధులు నిర్వర్తించి రిటైర్డ్ అయ్యారు. గురువారం రవీంద్రశర్మ–పరంశ్రీ దంపతులు పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ఖాత వెంకటమ్మ, హెచ్ఎం మధుసూదన్‌రెడ్డికి రూ.లక్ష అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం విజయభాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, ప్రశాంత్, మమత, మంజులాల్, శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు.

నర్సరీ పరిశీలన

నడికూడ, డిసెంబర్ 5 : మండలంలోని కంఠాత్మకూర్ గ్రామంలో పశువుల పాక నిర్మాణానికి డీఆర్డీఏ పీడీ మేన శ్రీను గురువారం శంకుస్థాపన చేశారు. నర్సరీలో అవెన్యూ ప్లాంటేషన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని నర్సరీల్లో మొక్కలు పెంచాలని, ఈజీఎస్ ద్వారా అందిస్తున్న సబ్సిడీని రైతులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో శీనివాస్, ఏపీవో విద్యావతి, టీఏ స్వప్న పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

జడ్పీ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ విక్రమ్‌కుమార్

ఐనవోలు, డిసెంబర్ 5 : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ విక్రమ్‌కుమార్ సూచించారు. మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాల, గర్నిళ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న రోజు వారీ మెనూ, వంట గదిని, కూరగాయలు, బియ్యం తదితర వస్తువులను తనిఖీ చేవారు. అదే విధంగా ప్రముఖ గణిత శ్రాస్తవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా మండల స్థాయిలో జరిగిన గణిత ప్రతిభా పరీక్షలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి విద్యార్థులు రాంచరణ్ జడ్పీ పాఠశాల సింగారం, పీ వర్ష జడ్పీ పంథిని, ఎస్ శివానీ జడ్పీ పాఠశాల ఒంటిమామిడిపల్లి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎంఈవో ఆనందనం తెలిపారు.

విత్తనాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

త్వరలోనే అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

శాయంపేట, డిసెంబర్ 5 : త్వరలోనే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఆయన గురువారం అభివృద్ధి పనులను ప్రారంభించారు. నర్సింహులపల్లి, గట్లకానిపర్తి, సూరంపేట, గోవిందాపూర్, పెద్దకోడెపాక, కొప్పుల, రాజుపల్లి, అప్పయ్యపల్లి గ్రామాల్లో సీసీ రోడ్లు, జీపీ భవనాలకు శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. శాయంపేటలోని రైతు వేదికలో గ్రామీణ విత్తనోత్పత్తి పథకంలో భాగంగా రైతులకు ఉచితంగా మినుము విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియెజకవర్గంలో అర్హులైన పేదలను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇళ్ల జాబితాను రూపొందిస్తామన్నారు. ఎంపీడీవో ఫణిచంద్ర, ఏవో గంగాజమున, ఎంపీవో రంజిత్, పరకాల ఏఎంసీ వైస్ చైర్మన్ మారెపల్లి రవీందర్, మాజీ జడ్పీటీసీ చల్లా చక్రపాణి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

ఉప్పల్ బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈవో వాసంతి

పాఠశాలలను తనిఖీ చేసిన డీఈవో

కమలాపూర్, డిసెంబర్ 5 : మండలంలోని ఉప్పల్ బాలుర, బాలికల పాఠశాలలు, అంబాల ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి వాసంతి గురువారం తనిఖీ చేశారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఉప్పల్ బాలుర ఉన్నత పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో పరిశీలించారు. అంబాల ఉన్నత పాఠశాలను పరిశీలించిన డీఈవో ఉపాధ్యాయులపై అసహనం వ్యక్తం చేశారు. ఎంఈవో రాంకిషన్‌రాజు, సీఆర్పీలు సుభాష్, శ్రీనివాస్ ఉన్నారు.

మెట్టుగుట్టపై నిత్యాన్నదానం ప్రారంభం

మడికొండ, డిసెంబర్ 5 : మడికొండ అయ్యప్ప స్వాములు, గురుస్వాముల ఆధ్వర్యంలో మెట్టురామలింగేశ్వర అయ్యప్ప సేవా సమితి ఏర్పాటు చేసుకుని ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప మాలధారులకు నిత్యాన్నదానం చేసేందుకు నిర్ణయించారు. అనంతరం దండిగం సతీశ్‌కుమార్, మదీనా, పల్లపు నర్సింగరావు, జనగాం రాజ్‌కుమార్ అన్నదానం చేయగా సుమారు 150 మంది అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

రైతులు సేంద్రియ ఎరువులు వాడాలి

ఆత్మకూరు/పరకాల, డిసెంబర్ 5 : రైతులు సేంద్రియ ఎరువుల వైపు మొగ్గు చూపాలని వ్యవసాయాధికారి శ్రీనివాస్ అన్నారు. గురువారం నీరుకుళ్ల, పెంచికలపేట, ఆత్మకూరులో ప్రపంచ మృత్తిక(నేల) దినోత్సవం సందర్భంగా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నేల సంరక్షణ, మట్టి పరీక్ష ప్రాముఖ్యతపై రైతులకు వివరించారు. వరి కోతల తర్వాత గడ్డిని కాల్చకుండా పొలంలోనే కలియదున్నాలని కోరారు. వ్యవసాయ విస్తరణాధికారి సౌమ్య, సీఈవో ఓదెల లక్ష్మయ్య పాల్గొన్నారు. నేల సారాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి రైతుపై ఉందని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. పరకాలలోని రైతు వేదికతో పాటు కామారెడ్డిపల్లి, నాగారం గ్రామాల్లోని రైతు వేదిక భవనాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. నేల సారాన్ని కాపాడడం కోసం ప్రతి రైతు పచ్చిరొట్ట పంటలను వేసుకోవాలని సూచించారు. వేలేరులోని రైతువేదిక భవనంలో నేలల సంరక్షణపై రైతులకు మండల వ్యవసాయాధికారి ఏ కవిత అవగాహన కల్పించారు. నేలను సారవంతం చేయడానికి పచ్చిరొట్ట, జీలుగ, జనుము, పెసర వంటి పంటలను వేసి సరైన సమయంలో కలియదున్నాలని సూచించారు. ఏఈవోలు రాజశేఖర్, విజయ్, బిందు పాల్గొన్నారు. కడిపికొండ రైతు వేదికలో ఏడీఏ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. విచ్చలవిడిగా రసాయనిక ఎరువులు వాడడం తగ్గించి సేంద్రియ ఎరువుల వైపు రైతులు మొగ్గు చూపాలని కోరారు. పంట అవశేషాలు కాల్చడం వల్ల మట్టిలో ఉండే పంటలకు ఉపయోగపడే సూక్ష్మజీవులు చనిపోయే అవకాశం ఉందన్నారు. అనంతరం రైతులకు సాయిల్ హెల్త్ కార్డులు అందజేశారు. మండల వ్యవసాయాధికారి సంతోశ్, ఏఈవో భరత్, రాజశేఖర్ పాల్గొన్నారు. దామెర మండలంలోని పులుకుర్తి, దామెర, ఊరుగొండ క్లస్టర్ల పరిధిలోని రైతు వేదికల్లో జరిగిన కార్యక్రమాలో ఏవో రాకేశ్ మాట్లాడుతూ.. ప్రతీ రైతు భూసార పరీక్షలను చేయించి నేల సంరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మట్టి నమూనాలపై అవగాహన కల్పించారు. ఏడీఏ ఎన్ఎఫ్ఎస్ఎం కో ఆర్డినేటర్ సారంగం, ఏఈవోలు జగదీశ్, రామకృష్ణ, అరుణ్ పాల్గొన్నారు.

ఆత్మకూరు : పెంచికలపేటలో రైతులకు సేంద్రియ సాగుపై అవగాహన కల్పిస్తున్న ఏవో శ్రీనివాస్

నమ